# యోగా రిపోర్ట్ 2021-22



**M. Venkata Ratnam**
Co-Ordinator
YOGA & MEDITATION CENTRE

21 జూన్ 2021 తేదీన యోగా డే సెలబ్రేషన్స్ జరిగాయి ఈకార్య క్రమానికి ముఖ్యఅతిధిగా శ్రీప్రసాద గురూజి ,అంతర్వేది, శ్రీవసిష్ట సేవాశ్రమం వారు మరియు వారి పుత్రుడు చి॥తేజస్వీ అదర్వేద కూడా ఈ కార్య క్రమానికి విచ్చేసారు.

ముందుగా అరవిందో ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో శ్రీ ప్రసాద గురూజి యోగా యొక్క ప్రాధాన్యతను తెలుపుతూ శరీరము, మనస్సు, ఆత్మల కలయికే యోగం అని వివరించారు. ఈకార్యక్రమ అనంతరం కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ డా॥ చినమిల్లి సత్యన్నారాయణ గారు గురువు గార్కి మరియు వారి పుత్రుడు చి॥తేజస్వికి సమ్మానంచేసారు. తదుపరి యోగా & మెడిటేషన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో చా॥ తేజస్వి యోగాసనాలు వేసి చూపించగా స్టాఫ్ అందరూ కూడా ఆసనాలు వేసినారు.

12 జనవరి 2022 తేదీన స్వామి వివేకానంద జయంతి వేడుకలు శ్రీ వై.యన్.కళాశాలలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి 6వ తరగతి చదువుతున్న చి॥ వివేకానంద U.G. Library Reading Room లో యిచ్చిన చికాగో ఉపన్యాసం సభికులను ఎంతగానో ఆకర్షించింది. ఆ విద్యార్థికి బహుమతి ప్రధానం కూడా చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల స్టాఫ్ మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.

6 మే 2022 తేదీన శ్రీ వై.యన్. కళాశాల పి.జి. సెమినార్‌హాల్‌లో “జీవితంలో ఎలా ఆనందంగా జీవించాలి” అనే అంశం మీద మాస్టర్ ప్రదీప్ విజయ, ఆస్ట్రేలియా లోని గ్లోబల్ మెడిటేషన్ ట్రైనర్‌గారు విచ్చేసి మాట్లాడారు. ప్రతి మనిషి జీవితంలో ఆనందంగా ఉండాలంటే ముందుగా ఎలా జీవించాలో తెలుసుకోవాలి. ధ్యానం చేయడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయి. శారీరకంగా, మానసికంగా, ప్రశాంతత లభిస్తుంది అన్నారు.